
గాయత్రీదేవీగా న్యూరామాలయ సరస్వతిదేవి


గజలక్ష్మిదేవిగా శంకరమఠం శారదాంబ


దుర్గానగర్‌లో మహాలక్ష్మిగా అమ్మవారు


మహాలక్ష్మిగా అంబర్‌పేట మహంకాళి


బతుకమ్మకుంటలో రాజరాజేశ్వరీగా అమ్మవారు


గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లో మహాగౌరి దేవిగా..

జై భవాని.. కరుణించు మమ్మల్ని..!



దేవీ శరన్ననవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం అంబర్‌పేట మహంకాళి ఆలయంలో మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే జైస్వాల్ గార్డెన్‌లో మైసమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారు మహాగౌరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. గోల్నాక న్యూతిరుమలనగర్‌లోని ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ, పద్మ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. డీడీకాలనీలో అమ్మవారి ఆలయంలో జరిగిన శరన్నవరాత్రి వేడుకల్లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్నాక దుర్గానగర్‌లో అమ్మవారి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమించారు. బతుకమ్మకుంటలోని అమ్మవారి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమించారు. – అంబర్‌పేట



శంకరమఠం.. శారదాంబ నామస్మరణం

నల్లకుంట: న్యూనల్లకుంటలోని శ్రీసీతారాంజనేయ సరస్వతి ఆలయంలో మంగళవారం జ్ఞానసరస్వతి అమ్మవారు పంచభూతాలకు ప్రతీక, అఖండ తేజోమయి అయిన వేదమాత గాయత్రీదేవి అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. పంచముఖిగా, దశ హస్తాల్లో ఆయుధాభరణాలు ధరించిన అమ్మవారు దివ్య తేజస్సుతో భక్తులకు కనువిందు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమ పూజలు, పుష్పార్చనలు చేశారు.

- అలాగే అక్కడి ఆలయ ప్రాంగణంలో యాగశాలలో అర్చక స్వామి సీతారామ శర్మ మంత్రోచ్చరణలతో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. మధ్యాహ్నం తెలంగాణ అర్చక, మఠైక ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత గంగు భానుమూర్తి జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు గంగు కృష్ణ చైతన్య, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.
- సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. బుధవారం జ్ఞాన సరస్వతి అలంకరణ ఉంటుందని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జమలాపురం గోపాల్ రావు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు సరస్వతి సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్, పంచశత వీణాగానరత్న పోపూరి శ్రీనివాస శర్మచే వీణా వాద్య కచేరి, అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసురాలు యశస్విని బృందంచే భక్తి సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు.

శంకరమఠంలో 'గజలక్ష్మి'గా పూజలందుకున్న శారదాంబ..

- నల్లకుంట శంకరమఠంలో శారదా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆరో రోజు శారదాంబ 'స్వర్ణ కవిత (బంగారు చీర) గజలక్ష్మి'అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం అద్వైతసిద్ధి రత్నాకర్త శాస్త్రనిధి బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం 'దేవీ భాగవతం'పై ప్రవచనాలు ఇచ్చారు. అనంతరం కొమరవోలు శివప్రసాద్ బృందం గళ మురళీ విన్యాసం(ఈల పాట సంగీతం) ఆకట్టుకుంది.

నేడు సరస్వతి అలంకరణ

- మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం(నేడు) శారదా అమ్మవారు సరస్వతి అలంకరణలో ధర్శనమిచ్చి భక్తులకు కనువిందు చేస్తారని మఠం నల్లకుంట శాఖ హెడ్ కె. కృష్ణారావు తెలిపారు. సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం వైనిక చక్రవర్తి డి. శ్రీనివాస్ బృందంచే వీణా వాద్య కచేరి ఉంటుందన్నారు.


కార్మికశాఖ కార్యాలయంలో జరిగిన పూజలో అదనపు కమిషనర్ డా. గంగాధర్, అధికారులు చంద్రశేఖరం, నీలమ్మ


అన్నదాన కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గంగు కృష్ణ చైతన్య


డీడీ కాలనీలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పూజలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతంరావు


అంబర్‌పేట మహంకాళి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్


న్యూ తిరుమలనగర్‌లో శరన్నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు


గాంధీనగర్‌లోని అమ్మవారి మండపంలో బీఆర్ఎస్ నేతలు ముఠాజైసింహ, శ్రీధర్‌రెడ్డి


కవాడిగూడలోని ఉన్నికోటలో జై బజరంగ్ యూత్ అసోసియేషన్ మండపంలో నిర్వహించిన కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు


వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో అమ్మవారి మండపం వద్ద చండీహోమం


చండీహోమం, పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న నల్లకుంట కార్పొరేటర్ అమృత


న్యూతిరుమలనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు


రేణుకాఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుర్రంశంకర్

నేడు న్యూ రామాలయంలో వీణవాద్య కచేరి

నల్లకుంట: మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని న్యూ నల్లకుంటలోని న్యూరామాలయంలో బుధవారం వీణవాద్య కచేరి ఉంటుందని శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం ఉపాధ్యాయురాలు యశస్విని తెలిపారు. సాయంత్రం 6గంటలకు ప్రముఖ వీణా విద్వాంసుడు, పంచశత వీణగాన రత్న పోపూరి శ్రీనివాస శర్మ వీణవాద్య కచేరి చేస్తారని పేర్కొన్నారు. అనంతరం యశస్విని ఆధ్వర్యంలో రాగిణి, శ్రావణి, శ్రీవిద్య, చేతన్ శర్మ, దివీష బృందం భక్తి సంగీత కచేరి ఉంటుందన్నారు. దీనికి మృదంగంపై రవి కుమార్ వాద్య సహకారమందిస్తారని చెప్పారు.

తక్కువ ఖర్చుతో విద్యకు కృషి చేయాలి

అంబర్‌పేట: పేద, మధ్యతరగతి విద్యార్థులకు విదేశీ విద్యను అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం బాగ్అంబర్‌పేటలో జరిగిన జీవీకే ఎడ్యూటెక్ 7వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంబీబీఎస్ విద్యను తక్కువ ఖర్చుతో విద్యార్థులకు విదేశాల్లో చదివేలా అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్య పేదలకు అందేలా ఇలాంటి సంస్థలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీకే ఎడ్యూటెక్ సంస్థ డైరెక్టర్ విద్యకుమార్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

అంబర్‌పేట: పరిసరాల పరిశుభ్రతకు స్థానికల సహకారం ఎంతో అవసరమని బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని బురుజుగల్లీలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద స్థానికులు చెత్త వేయరాదని సూచించినా ఫలితం లేకపోవడంతో స్థానికంగా నివసించే వెంకటసాయి కృష్ణారెడ్డి సొంత ఖర్చులతో సీసీటీవీ కెమెరా, హెచ్చరించే మైకును ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్, డీఎంసీ మారుతి దివాకర్, ఎఎంహెచ్ఓ డాక్టర్ హేమలతలు మంగళవారం బురుజుగల్లీలో వెంకటసాయి కృష్ణారెడ్డిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు.

బీజేపీ సభ్యత్వానికి విశేష స్పందన

అంబర్‌పేట: బీజేపీ పార్టీ సభ్యత్వం కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని మాజీ మంత్రి కృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్‌లో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురుకి బీజేపీ సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ... లక్ష్యం మేరకు అంబర్‌పేట నియోజకవర్గం పార్టీ సభ్యత్వం నమోదు అవుతుందన్నారు. బూత్‌స్థాయిలో ప్రతి ఒక్కరిని పార్టీ సభ్యత్వం తీసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామోజీ, వినోద్ యాదవ్, అచ్చిని రమేష్, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, అజయ్‌కుమార్, కృష్ణగౌడ్, నాగభూషణంచారి, భిక్షపతి, జి.మల్లేష్, కృష్ణ మదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్ఎస్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

కాచిగూడ: ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్(ఐఆర్ఎస్) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు రూ.5వేల కోట్లతో ఐఆర్ఎస్ నిర్మాణం ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక స్కూల్ ఉండటం, ఒక్కో స్కూల్‌కు రూ.25 కోట్లు కేటాయించడం, 7 నెలల్లో స్కూల్ నిర్మాణం పూర్తి చేయడం దేశానికే ఆదర్శమని అన్నారు. బీసీ, ఈబీసీ స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.1502 కోట్లు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కమిషన్‌తో కులగణన త్వరితగతిన చేపట్టాలని సమీక్షించడం అభినందనీయమని అన్నారు.

కార్మికశాఖ కార్యాలయంలో బతుకమ్మ శోభ

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని రాష్ట్ర కార్మికశాఖ కార్యాలయంలో తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది బతుకమ్మ పండుగ అని అన్నారు. డీసీఎల్ నీలమ్మ, జేసీఎల్ సునీత, ఐటీ అధికారి లక్ష్మి, కార్మికశాఖ ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ రాష్ట్ర అడిషనల్ కమిషనర్ డాక్టర్ గంగాధర్, జేసీఎల్ చంద్రశేఖరం, జేసీఎల్ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సుప్రభాత భావనలు వ్యాస సంపుటి ఆవిష్కరణ

చిక్కడపల్లి: జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభల సంయుక్త ఆధ్వర్యంలో రచయిత పాత్తూరి సుబ్బారావు రచించిన సుప్రభాత భావనలు వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీ రమణాచారి మాట్లాడుతూ... గ్రంథాన్ని పెద్దూరి వెంకటదాసుకు అంకితమిచ్చారు. తొలుత విజయాభవ అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనంలో కవులు, కవయిత్రులు పాల్గొని తమ స్వీయ కవితలను చదివారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వంశీ రామరాజు, రమణ వెలమకన్ని, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సింహ ఆనంద్ సరస్వతిపై ఫిర్యాదు

ముషీరాబాద్: విశ్వ హిందూ పరిషత్ నేత నర్సింహ ఆనంద్ సరస్వతిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముస్లింలు మంగళవారం ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఫిర్యాదు చేశారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా నర్సింహ ఆనంద్ మాట్లాడుతున్నారని తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

కాచిగూడ: రైలు ఢీకొనడంతో గాయపడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... బిహార్ ప్రాంతానికి చెందిన షేక్ బోలా కుమారుడు మహ్మద్ ముస్తాఖ్ (19) వెల్డర్‌గా పనిచేస్తుంటాడు. బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఇయర్ ఫోన్ పెట్టుకుని పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో రైలు ఢీకొనడంతో ముస్తాఖ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాని మోదీ క్రేజ్.. హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్

విజయోత్సాహంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు


కాచిగూడలో సంబురాలు జరుపుకుని స్వీట్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఉమా

కాచిగూడ: హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో ప్రధాని మోదీ క్రేజ్ మళ్లీ రుజువైందని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అన్నారు. హరియాణాలో విజయం.. జమ్ముకశ్మీర్‌లో రెండో స్థానంలో నిలబడటం ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధేనని అన్నారు. రెండు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడటంతో బీజేపీ నేతలు సంబురాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చుతూ.. మిఠాయిలు పంచుతూ తమ సంతోషాన్ని ప్రజలతో పంచుకున్నారు. ఈ సంబురాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, సుభాష్ పటేల్, అరవింద్, బల్వీర్, రాజ్‌కుమార్, కృష్ణకుమార్, శేర్‌సాగర్, ఆర్.సంతోష్, ఎస్.రవి యాదవ్, నాగు, లావణ్య, బి.భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చుక్కలు చూపించింది: గీతామూర్తి

జమ్మూకశ్మీర్, హరియాణా రాష్ట్రాల్లో విడుదలైన ఎన్నికల ఫలితాలను చూసి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు కె.గీతామూర్తి హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో 29 సీట్లు గెలిచి తమ ఉనికిని చాటుకొని ప్రధాన పక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చుక్కలు చూపించిందని ఆమె అన్నారు. హరియాణాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఈ ఫలితాలు వచ్చాయని.. రెండు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించారని ఆమె తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఆదరణ కరువైందని పేర్కొన్నారు.

మోదీ క్రేజ్ మరోసారి రుజువైంది

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శేషసాయి



ముషీరాబాద్: హరియాణాలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం.. జమ్ముకశ్మీర్‌లో ఘననీయమైన సీట్లను దక్కించుకోవడం చూస్తుంటే ప్రధాని మోదీ క్రేజ్ మరోసారి రుజువైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రోయ్యూరు శేషసాయి అన్నారు. అడిక్‌మెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హరియాణాలో మూడోసారి విజయం సాధించడం అంటే మామూలు విషయం కాదని అన్నారు. ఇది హరియాణా రాష్ట్ర చరిత్రలో ప్రప్రథమమని అన్నారు. ఇది చరిత్రాత్మకమైన విజయమని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. భవిష్యత్‌లో జరిగే మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో సైతం బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

- అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు
- కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ప్రముఖ గాయని మంగ్లీ

అంబర్‌పేట: సద్దుల బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని హంగులతో ఏర్పాట్లు చేస్తున్నామని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతంరావు తెలిపారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 9న సాయంత్రం 6గంటలకు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్ల పనులను పరిశీలించారు. వేదికతో పాటు తాగునీరు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్, ఎడెల్లి అజయ్‌కుమార్, శ్యాంరాజ్, భూషణ్‌చారి, ఎక్కాల కన్నా, రవీందర్‌గౌడ్, సూర్యప్రకాశ్, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ కరపత్రం ఆవిష్కరణ

చిక్కడపల్లి: సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని మహిళా మోర్చా నేతలు విజయలక్ష్మి, సంధ్యారాణి, స్వప్న, పూర్ణ, సంయుక్తరాణి, కృష్ణవేణి అన్నారు. కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ కరపత్రాన్ని ఆవిష్కరించారు.


అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా. గౌతంరావు, నేతలు